జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 28 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 7

## బాల్య వివాహాలను నిర్మూలించాలంటే సమాజిక భాగస్వామ్యం ఎంతో కీలకం : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




2లో... ▸

పలు శాఖల అధికారుల పనితీరు పై ఫిర్యాదులొస్తున్నాయి

పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిక

సీఎస్ఆర్ నిధులు నిర్వీర్యం కాకుండా సీపీవో బాధ్యతయుతంగా వ్యవహరించాలి

పంచాయతీ సెక్రటరీలపై డీపీవో, ఎమ్మార్వోలపై ఆర్డీవో పర్యవేక్షణ తప్పనిసరి

అన్ని శాఖల అధికారులను అడిషనల్ కలెక్టర్ సమన్వయం చేసుకోవాలి

కొత్తగూడెం జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే...
# వేటు తప్పదు..

**చుంచుపల్లి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి ) :**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం జిల్లా అధికారులపై ఫైర్ అయ్యారు. బుధవారం కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన అప్పటికప్పుడు పలు శాఖల అధికారులతో చుంచుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై వేటు తప్పదని వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడంలో, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలుంటాయన్నారు. పలు శాఖల అధికారులపై ఫిర్యాదులొస్తున్నాయని, అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. సీఎస్ఆర్ ద్వారా వచ్చే నిధులు నిర్వీర్యం

మిగతా 2లో... ▸



# కేసీఆర్ చెప్పినట్లే కాంగ్రెస్ పాలనలో ఆగమైన ప్రజలు

కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపేలా కాంగ్రెస్ పాలన

420 ప్రభుత్వంపై హామీలు నెరవేర్చేంతవరకు బీఆర్ఎస్ పోరాటం అగదు

భద్రాద్రి సమస్యల పోరాటానికి బీఆర్ఎ ఎస్ ఎల్లప్పుడూ ముందుంటుంది

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

2లో... ▸

## 'పోటు ప్రసాద్'కు ఘన నివాళి అర్పించిన సిపిఐ భద్రాద్రి జిల్లా సమితి

కన్నీరుపెట్టిన కూనంనేని.....

శోకసంద్రంలో సిపిఐ శ్రేణులు



**కొత్తగూడెం, నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ (63) ఖమ్మంలో గుండెపోటుతో బుధవారం ఉదయం మృతి చెందారు. మృతదేహాన్ని పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్ధం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరిప్రసాద్ భవన్'లో ఉంచారు. మృతదేహాన్ని సిపిఐ

మిగతా 2లో... ▸

# పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : డిఎస్పీ సతీష్ కుమార్

పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు మెగా వైద్య శిబిరం ఏర్పాటు

**పాల్వంచ, నవంబర్ 27, (ప్రజా జ్యోతి ):**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత, సమస్యలు, కళ్ళపరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు మరియు రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ

మిగతా 2లో... ▸



# పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)



మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు,ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు.చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని,అందు మూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. ఇటీవల జిల్లాలో కొంతమంది పోలీస్ అధికారులు సిబ్బంది అనారోగ్యాలతో బాధపడుతున్నారని దృష్టికి వచ్చి సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల దృష్ట్యా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈ రోజు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు,అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు,వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు,అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు,మెమొంటోలతో ఘనంగా సత్కరించారు,మొత్తం 120 మంది సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ వినయ్ కుమార్,ఎస్సైలు సుమన్,సురేష్, రాజశేఖర్,రాజేష్,యాయతి రాజు,జీవన్ రాజు,అశ్వారావుపేట సీఐ కరుణాకర్,వైద్య నిపుణులు ముక్కంటేశ్వర రావు,యుగంధర్ రెడ్డి,కోరా మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలంటే సమాజిక భాగస్వామ్యం ఎంతో కీలకం : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):*

బాల్య వివాహాలు నిర్మూలించాలంటే సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని, అందుకు అందరం కలిసి బాల్యవివాహాలు చేయమని, దానిని ప్రోత్సాహించరాదని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. బుధవారం పాల్వంచ పట్టణంలోని కెజిబివి పాఠశాలలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలెప్మెంట్ సంస్థ జెస్టెరైట్స్ఫర్ చిల్డ్రన్స్ అలయన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దేశవ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనకై అన్ని జిల్లాల్లో బాల్య వివాహాలను చేయమని ప్రతిజ్ఞ చేస్తున్నారని, ఇది బాలల యొక్క భవిష్యత్ కు ఎంతో కీలకంగా మారుతుందన్నారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు చేయమని ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాలు అనేది ఒక సామాజిక దురాచారమని, అనాదిగా కొనసాగుతున్న ఈ సాంఘీక దురాచారాన్ని ప్రతి ఒక్కరూ సమూలంగా నిర్మూలించాలని, బాల్యవివాహం అనేదే లేని సూర్యపేటకై నిరంతరం శ్రమించాలని కోరారు. బాల్య వ్యవహారాల నిర్మూలనలో కూడా పూర్తిస్థాయి బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అనంతరం జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి మాట్లాడుతూ.. బాల్య వివాహాల నర్మూలనకై గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే, పెళ్లి చేసినవారికి, పురోహితునికి, వచ్చిన బంధుగనాల పైకేసు నమోదైతే 2 సంవత్సరాలు జైలు శిక్ష, 1 లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటి సభ్యులు అంబేద్కర్,సాధిక్ పాషా,జిల్లా సంక్షేమాధికారి లెనీనా,సిడిపిఒ లక్ష్మీ ప్రసన్న, డిసిపిఒ హరికుమారి, కెజిబివి ప్రత్యేక అధికారిణి తులసి తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు..

## మంత్రి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి...)

అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వాటిని మంచి పనులకు వినియోగించాలని లేకపోతే శాఖపరమైన చర్యలుంటాయని సీపీవోను హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో జరిగే రోడ్డు అభివృద్ధి పనులకు అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను అలస్యం లేకుండా పొంది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈఈలకు సూచించారు. గ్రామాల్లో పనిచేసే పంచాయతీ సెక్రటరీలు నివాసం ఓ చోట విధులు మరో చోట నిర్వహిస్తుండటంతో ఆయా గ్రామాల్లో వారికి పట్టు ఉండటం లేదని వెంటనే ఆయా గ్రామాల సెక్రటరీలు వారు పనిచేస్తున్న గ్రామాలకు నివాసం మారాలని సూచించారు. వారిపై డీపీవో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో వీధిలైట్లు, మంచినీరు ఇతరత్రా సమస్యలేవీ లేకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని పలు మండలాల్లో ఎంఆర్ ఓలపై వరుస ఫిర్యాదులందుతున్నాయని తెలిపారు. ఎంఆర్ ఓలను పర్యవేక్షించే బాధ్యత ఆర్ డీవో లదేనని సూచించారు. వారి పనితీరు ఎప్పటికప్పుడు తనకు అప్ డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. వాటి ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో మెరుగైన పనితీరు కోసం ఒక్కరికే రూ.50లక్షల ఆ పై టెండర్లు ఇవ్వాలన్నారు. తద్వారా అతని పై ఒత్తిడి పెంచి పనిని త్వరగా పూర్తి చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆర్ డ బ్ల్యూఎస్ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఆకస్మిక తనిఖీ చేస్తానని నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గమనిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పరిపాలన సజావుగా సాగేందుకు లోకల్ బాడీస్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని విధులు నిర్వర్తించాలన్నారు.

# కేసీఆర్ చెప్పినట్లే కాంగ్రెస్ పాలనలో ఆగమైన ప్రజలు

*భద్రాచలం, నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):*



అధికారంలో ఉన్నా లేకపోయినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షమేనని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బుధవారం భద్రాచలంలోని గుప్త కన్వెన్షన్ హాల్ లో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ అధ్యక్షతన బీఆర్ఎస్ మండల జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత బ్రిడ్జ్ సెంటర్ నుంచి వాహనాలు, ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలో పురవీదుల్లో తిరుగుతూ జై తెలంగాణ.. జై బీఆర్ఎస్ అంటూ కార్యకర్తలు, నాయకుల నినాదాలతో పట్టణం మారుమోగింది.ర్యాలీ సమావేశం జరిగే గుప్తా కన్వెన్షన్ హాల్ వరకు సాగింది.ఈ సందర్భంగా రేగా కాంతారావు, నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్ మట్లాడుతూ పదేళ్ల పాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు సేవచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషిచేస్తూ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బహిరంగ సభలకు వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలు అలోచించి నిర్ణయం తీసుకోవాలని.. లేకపోతే అగమైతరని చెప్పినట్లుగానే నేడు కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పథకాలు ప్రజల దరి చేరక, అన్నదాతలు రుణాలు అందకా ఆగమవుతున్నారని అన్నారు. హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని అమలుచేయకుండా ప్రజలను మోసం చేశారని, కాంగ్రెస్ ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనను గాలికి వదిలి ఢిల్లీ టు రాజధాని, రాజధాని టు ఢిల్లీ అన్నట్లుగా ఇక్కడి ప్రజాప్రతినిధులు అధిష్టానం ముందు చేతులు కట్టుకుని నిలబడటమే తప్ప రాష్ట్రంలో ప్రజలకు చేసిన మేలు ఏమిలేదని గుర్తు చేశారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపడమే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు పెట్టుకున్నారని, సొంత నియోజకవర్గ ప్రజలకే సమాధానం చెప్పలేని సీఎం రేవంత్ రాష్ట్రాన్ని ఏ విధంగా పాలిస్తాడని మండిపడ్డారు. పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన ఉందని, ప్రజలందరూ కాంగ్రెస్ పాలనను అంతమొందించేందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు అంటూనే 120 హామీలు ఇచ్చి ఏడాది దాటినా ఆ హామీల్లో ఎంత మాత్రం అమలుచేయలేదని ప్రజల సమస్యలను పక్కన పెట్టి ప్రచారం అంటూ ఇతర రాష్ట్రాలకు సీఎం రేవంత్ మంత్రులు పయనమవుతున్నారని, ఇక్కడ రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అంతటా కాంగ్రెస్ వైపు మొగ్గుచూపినా భద్రాచలం ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రజలు గెలిపించినా కృతజ్ఞత లేకుండా స్థానిక ఎమ్మెల్యే 420 పార్టీ వైపు వెళ్లాడని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత ప్రజలు, కార్యకర్తలు, నాయకులను బీఆర్ఎస్ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, రానున్న రోజుల్లో భద్రాచలంలో గులాబీ జెండా ఎగరడం కాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, ప్రజాసమస్యలపై దృష్టి సారించి ఆ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన సంఘాల బాధ్యులను సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు పరిచయం చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో నర్సింహామూర్తి ,గుంపా బాంబాబు, కోటగిరి ప్రమోద్ కుమార్, తాతారావు, పవన కుమార్, కణితి రాముడు, ఎండి. జానీపాషా, కావూరి సీతామహాలక్ష్మి, తమ్మళ్లపల్లి గణేష్ పూజా లక్ష్మి, తేదీ ప్రకాష్ పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'పోటు ప్రసాద్'కు ఘన నివాళి అర్పించిన సిపిఐ భద్రాద్రి జిల్లా సమితి

(మొదటి పేజీ తరువాయి...)

తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళులర్పించారు. ప్రసాద్ మృతి పట్ల సంతాపాన్ని ప్రకటించి, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి, యువజన సంఘం నాయకుడిగా, ఏఐటీయూసీ నాయకుడిగా, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పార్టీకి, ప్రజా సంఘాలకు యెనలేని సేవలందించిన మచ్చలేని నాయకుడు పోటు ప్రసాద్ అని, అయన ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 29న ఖమ్మంలో జరిగే అంత్యక్రియలకు పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఎస్ డి. సలీం, సారెడ్డి పుల్లారెడ్డి, రావులపల్లి రవికుమార్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, నాయకులు వట్టికొండ మల్లికార్జునరావు, వాసిరెడ్డి మురళి, జి రామకృష్ణ, మైనార్టీ సంఘం నాయకులు, కొత్తగూడెం ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి తదితరులు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు..

# మండలంగా చేస్తూ జీవో విడుదల చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**భద్రాచలం టౌన్ / నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):**

భద్రాచల పట్టణాన్ని మండలం గా ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీవాస్‌హర్షంవ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం నియోజకవర్గం ఎంతో నష్టపోయిందని, ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి న బిఆర్‌ఎస్‌ప్రభుత్వం పదేళ్లపాటు భద్రాచలం అభివృద్ధిని ఆమడ దూరంలో ఉంచిందని, అభివృద్ధి విషయాన్ని పక్కన పెడితే ఒక గ్రామపంచాయతీగా ఉన్న భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ జీవో విడుదల చేసి భద్రాచల పట్టణాన్ని ముక్కలుగా విభజించే ప్రయత్నం చేశారని. ఆనాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మూడు పంచాయతీల జీవో కు వ్యతిరేకంగా ఆ జీవో రద్దు చేయాలని కాంగ్రెస్‌పార్టీకోర్టును సైతంఆశ్రయించడం జరిగిందని. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గంనీ అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, కాంగ్రెస్ పార్టీ చెప్పిందంటే చేస్తుంది అని ఈ జీవో ఒక ఉదాహరణ అని, ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో భద్రాచలాన్ని ఒకే మండలంగా, ఆ మండలంలో భద్రాచలం ఒకే గ్రామపంచాయతీగా ఉంచటం భద్రాచల ప్రజలందరూ ఎంతో హర్షించదగ్గ విషయమని, భద్రాచల గ్రామానికి గ్రామపంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్ ఎన్నికలు జరిపేందుకు ఈ జీవో ద్వారా పరిష్కారం చూసిన తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క కి, మంత్రి వర్యులు సీతక్క కి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, తుమ్మలనాగేశ్వరరావుగాకి, జిల్లాఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, భద్రాచలం ప్రాంతసమస్యను సీఎం దృష్టికి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యను పరిష్కారం చూపే దిశగా నడిపించిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుకి, మాజీ శాసనసభ్యులు, రాష్ట్రఅటవీఅభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్యకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపా రు. ఈ విషయంపై హర్షం వ్యక్తం చేసిన వారిలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, బ్లక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, బీసీ సెల్ నాయకులు రాగం సుధాకర్, RG సోషల్ మీడియా నియోజకవ ర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ , మగపు రాజు హర్షం వ్యక్తం చేశారు.



# భద్రాచలం మండలంగా ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేసిన నాయకులు

**భద్రాచలం టౌన్ / నవంబర్ 27(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం మండలంగా పునరుద్ధరణ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్కకి కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు సూచన మేరకు పార్టీ మండల ముఖ్య నాయకులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం భద్రాచలం మండలాన్ని రద్దు చేస్తూ భద్రాచల పట్టణాన్ని మూడు గ్రామ పంచాయతీలుగా విభజించి అభివృద్ధికి ఆమడ దూరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిపిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానం దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న ఈ దేవాలయాన్ని అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నటువంటి ఈ తరుణంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క ని కలిసి భద్రాచలాన్ని ఒకే పంచాయతీగా ఉంచాలని, మండలంగా మరల పునరుద్ధరణ చేయాలని కోరడంతో వెంటనే మంత్రి స్పందించి ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులైన రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే వారు సానుకూలంగా స్పందించి భద్రాచలాన్ని మండలము గాను, మూడు పంచాయతీలుగా విభజించినటువంటి భద్రాచలాన్ని ఒకే పంచాయతీగా జీవో నెంబర్ 67 విడుదల చేసినందుకు భద్రాచలం పట్టణ ప్రజలు ముఖ్యమంత్రి కి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్కకి, దీనికి కృషి చేసినటువంటి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల నాయకులు రత్నం రామా కాంత్, రాజీవ్, అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు, భీమవరం వెంకటరెడ్డి నర్రా రాము తదితరులు పాల్గొనారు.




# ఆటో వర్కర్స్ యూనియన్ భద్రాద్రి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ

**కొత్తగూడెం / నవంబర్ 27 ( ప్రజాజ్యోతి ):**

ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రకటించారు. బుధవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ జరిగిన నూతన కౌన్సిల్ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా అనిల్ (అశ్వారావుపేట), ప్రధాన కార్యదర్శిగా మర్రి కృష్ణ (కొత్తగూడెం), ఉపాధ్యక్షులుగా బడుగు భాస్కర్, విజ్జి, ఆరెల్లి కృష్ణ, పుట్ట లక్ష్మణ్, ముక్కెర లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా జోసెఫ్, బాబు జానీఖాన్, షాకీర్, అక్బర్ హుస్సేన్, ఆర్గనైసింగ్ కార్యదర్శులుగా కోటేశ్వర్ రావు, శివ, సురీంనేని జనార్ధన్, వీర్ల దుర్గ, జలీల్ లను ఎన్నుకున్నట్లు జమలయ్య తెలిపారు, వీరితోపాటు 47మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలపై నూతన కమిటీ సభ్యులు స్పందిస్తూ వారి సమస్యల పరిస్కారం కోసం కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, సత్యనారాయణ పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ బాలబాపూ ఆలయ 13 వ వార్షకోత్సవం



**టేకులపల్లి / నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):**

మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ఉన్న తల్స్యానాయక్ తండాలో స్వయంభుగా వెలసిన బాల బ్రహ్మచారి బాలాబాపూ ఆలయ 13 వ వార్షకోత్సవం భోగ్ భండారో ఆలయ కమిటీ చైర్మన్ వాంకుడోత్ హత్తిరామ్ నాయక్ అధ్యక్షతన బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జాతీయ ప్రణాళికా కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్ నాయక్, TSTTF రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు E. లక్ష్మణ్ నాయక్, ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు LVBM రత్నాకర్, TTEWA రాష్ట్ర ఉపాధ్యక్షులు B. శంకర్ నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకల్లో TSTTF జిల్లా ప్రధాన కార్యదర్శి V. రమేష్ బాబు, LHPS జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, TS TTF రాష్ట్ర ఉపాధ్యక్షులు A. శంకర్, సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షులు D. సురేష్ నాయక్, సర్పంచ్ A. జగదీష్ కుమార్ నాయక్ , సాధువులు లక్ష్మా సాధువు , రాజు సాధువు , శ్రీను సాధువు , బొమ్మాణపల్లి కంప్లెక్ ప్రధానోపాధ్యాయులు మంగిలాల్ సార్ ,బాలు సార్ , శేఖర్ సార్, రామ్ చందర్ , రాజు, సురేష్, జంకిలాల్, నిఖిల్, పవార్, సందీప్, రత్న, ప్రకాష్, బంధువులు, మహిళలూ తదితరులు పాల్గొన్నారు.

# కెఓసిలో ఆత్మీయ అభినందన సభ

### కెఓసి ఉత్పత్తి,రవాణాలో ముందడుగు



**టేకులపల్లి / నవంబర్ 27, ప్రజాజ్యోతి:**

ఇల్లందు ఏరియా కోయగూడెం ఉపరితల గనిలో బుధవారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ కోయగూడెం ఉపరితల గని ఉద్యోగులు ఎంతో క్రమశిక్షణ, రక్షణ సూత్రాలను పాటిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని గడువుకు ముందే చేదించడంలో సంస్థలో వారు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. ఇటు రక్షణలోనే కాకుండా పర్యావరణ పరమైన అంశాలపై ఎన్నో అవార్డులను అందుకున్నారని, కెఓసి గనిలో ఉత్పత్తి, రవాణాలో ముందడుగు గా ఉందని తెలిపారు. అదే విధంగా ఇల్లందు ఏరియాకు కోయగూడెం ఉపరితల గని ఒక తలమానికంగా ఉందన్నారు. ఇదే పనితీరును భవిషత్తులో కూడా కనబరుస్తూ ఇల్లందు ఏరియాకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం కేఓసి అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు జియంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, డిజియం పర్సనల్ జివి మోహన్ రావు, గని మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్, యూనియన్ నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అశోక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ కట్టించండి కలెక్టర్ సారు







**భద్రాచలం టౌన్ / నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న కూనవరం రోడ్డులో గల బాలికల వసతిగృహం ప్రహరీ గోడ కూలిపోయి నెలలు గడుస్తు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము. కలెక్టర్ సారు .. మాకు రక్షణ కల్పించండి అంటూ వసతి గృహం బాలికలు ప్రాధేయపడుతున్నారు . గ్రీన్ మ్యాట్ క్లాత్ వలన మాకు రక్షణ లేక బిక్కుమంటూ రోజులు గడుపుతున్నాము .సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి హాస్టల్ ప్రహరీ గోడ కట్టించి మాకు రక్షణ కల్పించండి అంటూ వసతి గృహం బాలికలు వేడుకుంటున్నారు .

# అయ్యప్ప ఆలయానికి ఫ్రిజ్ వితరణ

**భద్రాచలం / నవంబర్ 27, (ప్రజాజ్యోతి ):**



భద్రాచలం పట్టణం లోని అయ్యప్ప ఆలయానికి హెరిటేజ్ డిస్టిబ్యూటర్ భీమాశెట్టి హేమంత్ 25000 రూపాయల విలువ గల ఫ్రిడ్జ్ ను వితరణ చేసారు. ఈ ఫ్రిజ్ ను ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు.

## స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి -సీఐటీయు



**కొత్తగూడెం సింగరేణి / నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):** నేడు సింగరేణి కార్మికుల సమస్యలపై జరగబోవు డైరెక్టర్ స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికులు చాలా రోజుల నుండి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జేబీసీసీఐ మెంబర్ మంద నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కార్మికులకు కార్మిక సం ఘాల మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండాలన్నారు. చాలా రోజుల తర్వాత జరుగుతున్న ఈ స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికులకు ఆర్థిక నష్టం చేసే అంశాలను తొలగించి, సొంతంటి అమలు కొరకు ముఖ్యంగా చర్చించి పరిష్కరించాలని అన్నారు.

## ఎమ్మెల్యే సతీమణిని పరామర్శించిన పిడమర్తి



**ఇల్లందు / నవంబర్ 27, (ప్రజాజ్యోతి ):** అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మీని బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని old ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ తొలి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా. పిడమర్తి రవి పరామర్శించారు. కోరం లక్ష్మీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవ రావు, డిసిసిబి డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు, నాయకులు నున్న రామకృష్ణ, ములుగునూరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిన సేవా సమితి అధ్యక్షురాలిని సన్మానించిన సేవా సభ్యులు



**ఇల్లందు / నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సేవా సమితి అధ్వర్యంలో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ ను బుధవారం జేకే కాలనీ సిఇఆర్ క్లబ్ లో ఇల్లందు ఏరియా సేవా సమితి సభ్యులు, శిక్షకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిమ్మి ఆనంద్ మాట్లాడుతూ ఇల్లందు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలకు స్వయం ఉపాధి పొందాలని, అదే విధంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. టైలరింగ్, మగ్గం, బ్యూటిషన్ కోర్సుల కోసం కావలసిన నూతన మిషనరీ, ముడి సరుకులను వారికి సకాలంలో అందించి సుమారు 175 మందికి శిక్షణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్ ) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, సేవా జాయింట్ సెక్రటరీ సులక్షణ, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**ఇల్లందు / నవంబర్ 27, (ప్రజాజ్యోతి ):** ఐటిడిఏ తెలుగు, హింది, పిఈటి ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టిఈఏ-టిఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూకర రాంబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యంపీ నాయక్, మాలోత్ ప్రతాప్ సింగ్ లు కొత్తగూడెంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏ పరిధిలో ఉన్న తెలుగు, హింది, పిఈటిలుగా విధులు నిర్వహిస్తున్న సుమారుగా 375 మంది ఉపాధ్యాయులను ఇప్పటివరకు అప్గ్రేడ్ చేయలేదని, డైరెక్ట్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరిధిలో ఉపాధ్యాయులకు అప్గ్రేడ్ చేశారని, వారికి అప్గ్రేడ్ చేసిన మాదిరిగా మా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు అప్గ్రేడ్ చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ కల్పించుట, వారికి రావలసిన పెండింగ్ జీతాలు విడుదల చేస్తూ కాంట్రాక్టు ఉపాధ్యాయులకు నెల నెల జీతం వచ్చే విధంగా చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం నర్సులుగా గత 8 నెలలుగా విద్యార్థులకు వైద్య పరంగా సేవలందిస్తున్న వారికి జీతాలు రాక ఆర్థికపరంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సులకు వెంటనే వారికి రావలసిన జీవితంలో 8 నెలలు ఒకేసారి వారి వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేసే ఆర్థికపరంగా కాంట్రాక్టు ఉద్యోగస్తులను ఆదుకోవాలని కోరారు. స్పందించిన మంత్రి పొంగులేటి ఐటిడిఏ పరిధిలో భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు త్వరితగతిన అప్గ్రేడ్ విషయం ఉన్నతాధికారులతో సమీక్షించి ఎంత మంది అప్గ్రేడ్ కావాలసిన వారు ఉంటే అందరికి న్యాయం చేయిస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. అదేవిదంగా సిఆర్టి, ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న వారికి వారి జీతాలు త్వరిత గతిన వచ్చే విధంగా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ ఎస్ సర్వారం సిఆర్టి బి. వీరులాల్, మెడికల్ డిపార్ట్మెంట్ సంతోష్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా భద్రాద్రి రామయ్య నిత్య కళ్యాణం



**భద్రాచలం టౌన్ / నవంబర్ 27(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 4 గంటలకే అర్చకులు స్వామివారికి సుప్రభాత సేవ చేశారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిత్య బలిహరణం, పవిత్ర గోదావరి జలంతో అభిషేకం తదితర నిత్య పూజా కార్యక్రమాలు యథావిధిగా జరిపారు. అనంతరం రామయ్య నిత్యకల్యాణాన్ని వైభవంగా జరిపారు. కార్తీక మాసం సందర్భంగా చిత్రకూట మండపంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ ఆలయమైన అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం రోజు కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేస్తున్నటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం బ్రహ్మశ్రీ సన్యాసి శర్మ గారిచే కార్తీక పురాణం ప్రవచనం తదుపరి లలితా సహస్రనామ పారాయణం, భద్రాచల వాస్తవ్యులు అల్లం రమాదేవి చే భక్తి సంగీత కార్యక్రమం, అభినవ కూచిపూడి నాట్య నిలయం వారిచే నృత్య ప్రదర్శన నిర్వహించారు.

## భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– తాళ్లపల్లి రమేష్ గౌడ్**



**భద్రాచలం / నవంబర్ 27, (ప్రజాజ్యోతి ):** పట్టణాన్ని మండలంగా ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం నియోజకవర్గం ఎంతో నష్ట పోయిందని, ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు భద్రాచలాన్ని అభివృద్ధి ఆమడ దూరంలో ఉంచిందని అన్నారు. అభివృద్ధి విషయాన్ని పక్కన పెడితే ఒక గ్రామ పంచాయతీగా ఉన్న భద్రాచలం పట్టణాన్ని, మూడు పంచాయతీలుగా విభజిస్తూ జీవో విడుదల చేసి భద్రాచల పట్టణాన్ని ముక్కలుగా విభజించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గంనీ అభివృద్ధి చేస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందంటే చేస్తుంది అని ఈ జీవో ఒక ఉదాహరణ అని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏకలవ్య ఆశ్రమ పాఠశాల లో వైద్య శిబిరం



**టేకులపల్లి / నవంబర్ 27( ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో బుధవారం టేకులపల్లిలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర ఆశ్రమ పాఠశాల, ఏకలవ్య ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరం నిర్వహించి, రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి చికిత్సను అందించారు. అనంతరం వైద్య అధికారి మాట్లాడుతూ ఈ చలికాలంలో వచ్చే వ్యాధులైన జలుబు ఫ్లూ, దగ్గు సైనసైటిస్, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. చలికాలంలో వైరస్ ద్వారా వచ్చే ఫ్లూ జలుబు, దగ్గు జ్వరం చాలా వేగంగా ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తాయని తెలిపారు. కావున వ్యాధి లక్షణాలు ఉన్న పిల్లలు మాస్కు ధరించాలని, చేతులు శానిటైజర్ ఉపయోగించి పరిశుభ్రం చేసుకోవాలని, చలి గాలుల నుండి రక్షణ పొందడానికి ఉన్నీ తో తయారుచేసిన దుస్తులు ధరించాలని, నిండుగా బట్టలు ధరించాలన్నారు. కూల్ డ్రింక్స్, చల్లటి నీరు, చల్లటి పదార్థాలు తీపి పదార్థాలకు దూరంగా ఉండాలని, శరీరంలో వేడి పెరగడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, సరిపడా నీరు త్రాగాలని, వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి విటమిన్ సి ఎక్కువగా లభ్యమయ్యే సిట్రస్ జాతి పండ్లను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి సౌమ్య, ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, స్టాఫ్ నర్స్ లు ఎండి రేష్మ, తార, ఏఎన్ఎంలు స్వప్న, సులోచన, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**టేకులపల్లి / నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం టేకులపల్లి నందు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరై భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి. సంతు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**–ఎంఈవో రమాదేవి**

**భద్రాచలం టౌన్ / నవంబర్ 27, (ప్రజాజ్యోతి ):**

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాశాఖాధికారి తోటమళ్ల రమా దేవి అన్నారు. బుధవారం నన్నపనేని మోహన్ హై స్కూల్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులకు భద్రాచలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె లయన్స్ క్లబ్ పీఎంజేఎఫ్ మెంబర్ మదన్మోహన్ తో కలిసి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించడంతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. విద్యార్థులకు క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు లయన్స్ క్లబ్ బాధితులకు అండగా నిలిచిందని, అలాగే విద్యార్థులకు క్రీడాపరికరాలు అందిస్తూ మరోసారి సేవను చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సీతారాం రెడ్డి, క్లబ్ సభ్యులు భీమవరపు వెంకట రెడ్డి, పల్లంటి దేశప్పు, గాదె మాధవ రెడ్డి, దాట్ల రాజు, నర్సింహాచారి, ఉడతా రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పోటు ప్రసాద్ మరణం సిపిఐకి తీరని లోటు

**సంతాపం ప్రకటించిన సిపిఐ జూలూరుపాడు మండలసమితి..**

**జూలూరుపాడు / నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర.నరేంద్ర కుమార్ సిపిఐ మండల కార్యదర్శి గుండేపిన్ని.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ వాకింగ్ చేస్తూ గుండెపోటుకు గురై మృతి చెందారు. వారి మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది అన్నారు. ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో పోటు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటు అకాల మరణం ప్రజా ఉద్యమాలకు, పార్టీకి, తీరని లోటని అన్నారు. ప్రజా ఉద్యమాల పై రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాల్లో పోరాటాల్లో కలిసి పనిచేశారని గుర్తు చేశారు. సిపిఐ జూలూరుపాడు మండల సమితి తరపున పోటు ప్రసాద్ మృతికి తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సంతాపం ప్రకటించిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి sk నాగుల్ మీరా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి sk చాంద్ పాషా, యలంకి మధు, గార్లపాటి వీరభద్రం, వలమాల సామేలు, గార్లపాటి శివ కృష్ణ, కంచర్ల రాఘవేంద్రరావు, పత్తిపాటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## జియంను సన్మానించిన ఉపాధ్యాయులు



**ఇల్లందు / నవంబర్ 27, (ప్రజాజ్యోతి ):**

ఈనెల 30న పదవి విరమణ చేయనున్న ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను బుధవారం ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జివి మోహన్ రావు, ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ధనలక్ష్మి, జోత్స్న, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోటు ప్రసాదు మృతి సిపిఐ కి తీరని లోటు



**భద్రాచలం / నవంబర్ 27(ప్రజాజ్యోతి ):**

ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం జరిగిన సంతాప సభలో రవి మాట్లాడుతూ తరతరాలుగా పోటు కుటుంబం సిపిఐ కి ఎనలేని సేవలు చేశారన్నారు. కుటుంబం కమ్యూనిస్టు కావడంతో చిన్న నాటి నుండే విప్లవ భావాలను పునికిపుచ్చుకున్న ఆయన విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి దశ నుండి పోరాటాలు నిర్వహించారని తెలిపారు. అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఉన్నారని చెప్పారు. చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ తుది శ్వాస విడిచారని అన్నారు. మంగళవారం ఖమ్మం లోని లకారం ట్యాంక్ బండ్ పై వాకింగ్ చేస్తుండగా చాతిలో నొప్పి అనిపించడంతో ప్రక్కనే ఉన్న బెంచి పై కూర్చున్నారని, కొద్ది నిమిషాలకే ఒక్కసారిగా కుప్ప కూలిపోవడంతో తోటి వారు గమనించి ఆసుపత్రికి తరలిస్తుండగా తుది శ్వాస విడిచారని చెప్పారు. ఆయన మృతి పార్టీతో పాటు కుటుంబానికి తీరని లోటని, తీవ్ర సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మీసాల భాస్కరరావు, ఎస్ వి ఎస్ నాయుడు, మా రెడ్డి శివాజీ, పందా సత్యానంద్, చాడే శోభన్, త్రిమూర్తులు, మహేష్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## జియం ను సన్మానించిన
# జేకే కాలనీ వాసులు



**ఇల్లందు, నవంబర్ 27, ప్రజాజ్యోతి:**

ఈనెల 30న పదవి విరమణ చేయనున్న ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను బుధవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో జెకే కాలనీ వాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. జేకే కాలనీలో నివసిస్తున్న కార్మికులకు మంచినీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కరించడంలో జియం జాన్ ఆనంద్ కృషి ఎంతో ఉందన్నారు. కిలోమీటరుకు పైగా కొత్త పైప్ లైన్ వేసి నీళ్ల సమస్యను తీర్చడం జరిగిందని తెలిపారు. జియం చేసిన మేలును జెకె కాలనీ వాసులు ఎప్పుడు మర్చిపోరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు చోటి బీ, సీత, భారతి, సల్మా, అనిత తదితరులు పాల్గొన్నారు.

## 29న దీక్షా దివస్ ను విజయవంతం చేయాండి ..

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు..**

**జూలూరుపాడు, నవంబర్ 27(ప్రజా జ్యోతి )**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరుకు ఈ నెల 29న జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకుగాను దీక్ష దివాస్ ఒక వేదిక కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు, జిల్లా స్థాయి నాయకులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**రమణాల లక్ష్మయ్య.**

**గుండాల. నవంబర్ 27, ప్రజా జ్యోతి.**

27. డిసెంబర్ 22 23 తేదీలలో ములుగులో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య పిలుపునిచ్చారు గుండాల మండల కేంద్రంలో మండల సమావేశంలో ఆయన పాల్గొని కోప్రసంగించార కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో తీర్చ చట్టాన్ని అతిక్రమిస్తూ ఇందిరమ్మ కీళ్ల పేరుతో కమిటీలను గిరిజ నేతులతో వేశారని వారిని వెంటనే తొలగించి గిరిజనులతో కమిటీ వేసి గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా ప్లాట్లు చేస్తూ అమ్ముతూ గిరిజనేతరులు పీత చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారన్నారు ఎల్ టీ ఆర్ కేసులు పెట్టి గిరిజనులకు ఆ ప్లాట్లను పంచి పెడతామన్నారు ములుగు లో జరిగే రాష్ట్ర మహాసభలకు గిరిజనులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శ గుంపిడి వెంకటేశ్వర్లు కార్యదర్శి వట్టం కన్నయ్య పూణే బాలకృష్ణ రాష్ట్ర నాయకులు చింత వెంకటేశ్వర్లు వీరభద్రం పుణ్యం శ్రీను ఎర్రయ్య లక్ష్మయ్య గోవింద నరసింహారావు కన్నయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు



# గిరిజన మహిళలు స్వశక్తితో ఎదగాలి

**ఐటీడీఏ పరిపాలనాధికారి సున్నం రాంబాబు**

**భద్రాచలం, నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):**



ఆదివాసీ గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా ఐటీడీఏ సహకారంతో చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పి స్వశక్తితో ఎదగాలని ఐటీడీఏ పరిపాలనాధికారి సున్నం రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని భద్రాద్రి ఆలయం రోడ్డులో భద్రాద్రి శ్రీరామ జాయింట్ లియాబిలిటీ యూనిట్ మహిళల మిల్లెట్ మ్యాజిక్ న్యూట్రిషన్ బిస్కెట్ యూనిట్ ను ఆయన పీవో రాహుల్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపులో రాగి, జొన్న, ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారుచేసిన బిస్కెట్లను పరిశీలించారు. చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పి మహిళలు ఆర్థికంగా ఎదిగి జీవనోపాధి పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్, గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, సమ్మక్క, మంగవేణి, నాగప్రమీల, చుక్కమ్మ, రూప తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కు కాకర్ల ఉపాధ్యాయుడు ఎంపిక

**జూలూరుపాడు / నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):**



అస్సాం రాష్ట్రంలోని ఐఐటీ గౌహతిలో ఈనెల నవంబర్ 30 నుండి డిసెంబర్ 1,2, 3 తేదీ వరకు జరిగే ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో జరిగే టీచర్స్ వర్క్ షాప్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బి.సంపత్ కుమార్ ఎంపిక అయ్యారు. ఈ మేరకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా వారి నుంచి సంపత్ కుమార్ ఆహ్వానం అందుకున్నారు. ఈ వర్క్ షాప్ లో ఉపాధ్యాయ బోధనలు –మేలకువలు అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించనున్నారు. ఈ వర్క్ షాప్ లో మన దేశం తో పాటు ఇతర దేశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొననున్నారు. ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో జరిగే టీచర్స్ వర్క్ షాప్ కు సంపత్ కుమార్ ఎంపిక పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, సైన్స్ ఆఫీసర్ ఎస్.చలపతి రాజ, ఏఎంఓ నాగరాజశేఖర్, ఎం.ఇ.ఓ. బి. జంకిలాల్, కాకర్ల హెడ్మాస్టర్ P.సంజీవరావు, స్కూలు ఉపాధ్యాయ బృందం జిల్లా సైన్సు ఉపాధ్యాయులు ఆయన్ని అభినందించారు.

## కుల సర్వే ఫార్మ్స్ ఆన్లైన్ విధులు ఉపాధ్యాయులకు వేయరాదు

**–టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్**

**టేకులపల్లి, నవంబర్ 27, ప్రజాజ్యోతి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల సర్వే విధులను బాధ్యతాయుతంగా,పట్టుదలతో, కష్టపడి నిర్ణయించిన సమయంలోనే పూర్తి చేసినటువంటి ఉపాధ్యాయులను మరలా ఆ ఫార్మ్స్ ఆన్లైన్ చేసే విధులలో పాల్గొనాలని చెప్పడం సరైనది కాదని వారు ఆరోపించారు. ప్రభుత్వం మీ ఆలోచనలను విరమించుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈనెల 6వ తేదీ నుండి ఉపాధ్యాయులు ఒక పూట పాఠశాల విధులకు హాజరై మధ్యాహ్నం పూట సర్వే విధులు నిర్వహిస్తున్న సందర్భంలో, పాఠశాలలోని ఉపాధ్యాయులు సర్వే విధులలో ఉండడంతో అనేక పాఠశాలలు ఒక పూట మూతపడడంతో, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలపై తల్లిదండ్రులు అసంతృప్తితో ఉన్నారు అని ఆరోపించారు . అసలే ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు తగ్గుతుండడంతో, ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్ధకం అవుతున్న సందర్భంలో ఈ విధంగా ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు వ్యతిరేకత పెరుగుతుంది అని వారు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడకు మంచిది కాదని, ఫార్మ్స్ ఆన్లైన్ విధుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని సంబంధిత అధికారులను వారు కోరారు . సెలవు దినాలలో సర్వే నిర్వహించినందుకు గాను ఎన్యుమరేటర్స్ కు సిసిఎల్స్ ఇవ్వాలని, సర్వే హానరోరియంను వెంటనే ఇవ్వాలని వారు కోరారు.

## ఆహార పదార్థాలను నైపుణ్యతను తెలుసుకున్న ప్రధానోపాధ్యాయుడు

**టేకులపల్లి, నవంబర్ 27,ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమంలో భాగంగా బుధవారం టేకులపల్లి పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెరుగు శ్రీనివాస్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో వారితో కలిసి భోజనం చేస్తూ ఆహార పదార్థాల నైపుణ్యత గురించి నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని, ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



## ఈపి ఆపరేటర్ల ప్రమోషన్లను సులభతరం చేయాలి

**ఇల్లందు, నవంబర్ 27, ప్రజాజ్యోతి:**



సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఈపి ఆపరేటర్ల ప్రమోషన్లను సులభతరం చేయాలని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణి సిఅండ్ యండికి లేఖ రాసినట్టు ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భూగర్భ కార్యకలాపాల్లో ట్రేడ్ మేన్ కోసం అధికార పరుదులను స్పష్టంగా నిర్వహించాలని, మిషన్ మైనింగ్, సెమీ మేకనైజ్డ్ మైనింగ్ విభాగాలకు ట్రేడ్ మేన్ సహాయకులను కేటాయించాలని, వ్యక్తిగత మార్పిడి, విజిలెన్స్ కేసులలో జట్టు చేయబడిన మొత్తాలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు ద్వారా భూగర్భ గనులకు అనర్హుడిగా ప్రకటించిన మైనింగ్ సిబ్బంది, ట్రేడ్ మేన్, ఈపి ఆపరేటర్లు (సర్టిఫికెట్ హోల్డర్లు) ను అదే జీతం, గ్రేడును నిర్వహిస్తూ తగిన ఉపరితల ప్రాంతాలకు తిరిగి కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు. తొలగించబడిన జేఎం ఈటి, ఇతర ప్రభావిత ఉద్యోగులను తిరిగి తగిన స్థానాలలో నియమించాలని, టాప్ 2000లో ర్యాంక్ తో సంబంధం లేకుండా అర్హత కలిగిన 57 మంది అభ్యర్థులందరికీ మెరిట్ స్కాలర్షిప్ అందజేయాలని, స్కాలర్షిప్ మొత్తాన్ని ప్రతి అభ్యర్థికి రూ. 50 వేలకు పెంచాలని పేర్కొన్నారన్నారు. సింగరేణి ఉద్యోగులు, ఆధారపడిన వారి కోసం కూల్ బెల్ట్ ప్రాంతాల వారికి 25 శాతం రిజర్వ్ చేయాలని, క్యాంటీన్ ఖర్చుల కోసం ప్రతి కార్మికుడికి రోజుకు రూ. 25 భత్యం అందించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు క్యాంటీన్ సౌకర్యాలను విస్తరించాలని కోరారన్నారు. యాజమాన్యం పై సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

**– టీజేఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్**

**భద్రాచలం టౌన్, నవంబర్ 27(ప్రజాజ్యోతి )**





ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే కేటాయించాలని తెలంగాణ జన సమితి పార్టీ భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్ కోరారు. భద్రాచలం పట్టణంలో రెండవ విడత నిర్మించిన సుమారు 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని అర్హులైన నిరు పేదలను గుర్తించి గతంలోనే ఇండ్లు కేటాయించారని, కొన్ని అనివార్య కారణాలవల్ల కేటాయించిన వారికి ఇండ్లు పంపిణీ చేయలేకపోయారని, గత సంవత్సరం ఇండ్లు వచ్చిన పేదలకే ఆ ఇండ్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొద్ది రోజులుగా అప్పటి ఇండ్ల జాబితా మారుస్తున్నారనే ప్రచారం జరుగుతుందని, ఏ ఒక్క పేరు మారిన సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గ్రామ సభకు పిలిచిన 117 మంది లబ్ధిదారులకు డిసెంబర్ 9 లోపు ఇండ్ల పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలని, ఏ విధమైన అవకతవకలు జరిగేందుకు ఆస్కారం లేకుండా గుర్తించిన పేదలకే ఇండ్లు కేటాయించే విధంగా ఆదేశించాలని ఆయన కోరారు. రాజకీయ కారణాలు పక్కన పెట్టి అర్హులైన పేదలకే ఇండ్లు దక్కాలని ఆయన అన్నారు. ఏ ఒక్క పేరు మారిన ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని ఆయన తెలిపారు.

## నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి అన్ని శాఖలలో ఖాళీలు నింపండి పి వై ఎల్.




**గుండాల. నవంబర్ 27, ప్రజా జ్యోతి.**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తవుతున్న నిరుద్యోగులు నిరుద్యోగులు గానే ఉన్నారని తద్వారా ప్రభుత్వ శాఖలలో ఖాళీల సంఖ్య అధికంగా ఉందని ఖాళీలను నింపాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి పరిష్కరవి అన్నారు గుండాలలో ప్రగశీల యువజన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు రాష్ట్రంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని తద్వారా యువత వివిధ చదలవాట్లకు బానిసలై అనేక ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం జాబు కాలండర్ విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనిఅన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణిస్తుందని వీటిని ప్రభుత్వం నిషేధించి యువతను కాపాడాలన్నారు వాంకుడోత్ మోతిలాల్ తాటి రమేష్ ఎనుగంటి లాజర్ చింత కృష్ణ నగేష్ పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన మందులు సీజ్



**టేకులపల్లి, నవంబర్ 27, ప్రజాజ్యోతి :**

మండల కేంద్రంలోని బొమ్మనపల్లి గ్రామంలో ఆర్ఎంపి వైద్యుని వద్ద ఎటువంటి అనుమతులు లేని అల్లోపతి మందులను అక్రమంగా నిల్వ ఉన్న 15000 రూపాయల విలువ గల 25 రకాల మందులు తనిఖీలలో పట్టుబడ్డ ఘటన బొమ్మనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం ఖమ్మం జిల్లా ఔషధ నియంత్రణ సహాయక సంచాలకులు జి. రాజలక్ష్మి పర్యవేక్షణలో జిల్లా ఔషధ తనిఖీ అధికారి సిహెచ్ సంపత్ కుమార్ బొమ్మనపల్లి ప్రథమ చికిత్స కేంద్రంలో తనిఖీలు నిర్వహించగా ఎటువంటి అనుమతులు లేని అల్లోపతి మందులు ఉన్నట్లు గుర్తించారు. ఇట్టి మందులను జప్తు చేసి కోర్టులో ఆర్ఎంపీ డాక్టర్ను హాజరు పరచడం జరుగుతుంది. నిబంధనలు ఉల్లంఘించినచో డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం క్రింద కేసుల నమోదు చేయబడతాయని వారు తెలిపారు.

## ఆదివాసుల సంక్షేమమే పోలీసుల లక్ష్యం

**గుండాల. నవంబర్ 27, ప్రజా జ్యోతి.**

డి.ఎస్.పి. ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసుల సంక్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఇల్లెందు డిఎస్పి చంద్ర భాను అన్నారు గుండాల మండలం శెట్టిపల్లి గ్రామంలో బుధవారం జరిగిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు కొమరారం పోలీస్ వారి ఆధ్వర్యంలో గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సహకారంతో శెట్టిపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామంలోని వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్యాన్ని అందించారు ఈ వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఇల్లందు డిఎస్పి చంద్ర భాను మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు వస్తే తమకు సమాచారం ఇవ్వాలని నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్ ఎస్సై సోమేశ్వర్ గుండాల డాక్టర్ మనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ శబరిమలకు తరలి వస్తున్న అయ్యప్ప దీక్ష స్వాములు





**భద్రాచలం టౌన్, నవంబర్ 27(ప్రజాజ్యోతి )**

భద్రాద్రి హరిహరసుతునికి ఇరుముళ్ళు సమర్పించేందుకు తెలంగాణ నాలుగువైపులనుండిదీక్షస్వాములు తరలివచ్చారు .భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం సుమారు తెల్లవారుజామున 4:00 గంటల నుండే పూజా కార్యక్రమాలు,మండల దీక్షల ముగింపు నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన అయ్యప్ప స్వామి దీక్ష స్వాములతో తెలంగాణా శబరిమల భద్రాద్రి హరిహర క్షేత్రం అయ్యప్పదీక్షితులతోనిండిపోయింది. ఇరుముడి విరమణకి వచ్చిన అయ్యప్ప దీక్షితులు పదునెట్టాంబడి అధిరోహించారు . దీక్ష స్వాముల నేతికాయల నెయ్యితో ఆలయ నంబూద్రి శ్రీ అరుణ్ రామచంద్రన్ నేతృత్వంలో నెయ్యాభిషేక ప్రియునికి ప్రత్యేక అభిషేకం నిర్విహించారు .అనంతరం ప్రత్యేక అలంకరణ తరువాత భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేసారు . భద్రాద్రి హరిహర క్షేత్ర శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం,శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం తరపున శ్రీ శివన్ గురు స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్న నిత్య బుధవార అన్నప్రసాద వితరణలో భాగంగా బుధవారం భద్రాచలం వాస్తవ్యులుశ్రీమతి రేపాక స్వర్ణ కుమారి వారి కుమారుడుఅమర్ కుమార్ – శ్వేత దంపతులు, చిరంజీవి స్వర్ణిక, భద్రాచలం వాస్తవ్యులు వ్యాపారవేత్తలు గొండెల శ్రీనివాసరావు,శ్రీమతి మాణిక్యకుమారి దంపతులు ముత్తంశెట్టి మధుసుదనరావు, శ్రీమతి నాగమహాలక్షి దంపతులు, నీలి దేవ ప్రసాదు శ్రీమతి మాధవి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ముందుగా దాతల ఆధ్వర్యంలో అన్ననైవేధ్య కార్యక్రమం నిర్వహించినారు. ప్రాంగణంలో అయ్యప్ప మాల, శివమాల , రామ మాల స్వీకరించిన సుమారు 1000 మందికి ప్రత్యేకంగా, పట్టణం లో వివిధ ప్రదేశాల్లో ఉన్న సుమారు 25 మందికి పాకెట్స్ రూపంలో, ఆలయ ప్రాంగణంలో యాత్రికులకు అన్న ప్రసాదాన్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి



సభ్యులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.బుధవారంఅన్నవితరణ కార్యక్రమానికి సహకరించిన వారికి ఆలయకమిటీ వారు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు .

# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజామహోత్సవాలు - కొత్వాల



**పాల్వంచ, నవంబర్27, (ప్రజా జ్యోతి ):**

తెలంగాణారాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయంగా కీర్తించబడుతున్నపాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో మండల పూజా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవాలయం పూజారి మాధవన్ నంబూద్రి,బృందావనం నరసింహమూర్తిల ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారు జాము నుండే ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. స్వామి వారి మేలుకొలుపు,మహా గణపతికి అష్ట ద్రావ్యములతో హోమం,లక్ష్య పత్రిపూజ మహాభిషేకం వంటి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేసారు,స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల ,ఈ సందర్భంగా దీక్షపొందిన స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించగా,అన్నదానన్ని కొత్వాల ప్రారంభించారు,ఈ కార్యక్రమాల్లో దేవాలయ ట్రస్ట్ సభ్యులు మేడిదసంతోష్‌గౌడ్,కాల్వ భాస్కర్ రావు,బందెల శ్రీనివాస్,కనగాల రాంబాబు,మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్,వేమా రెడ్డి, దేవస్థానం కమిటీసభ్యులు,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలి

### అధిక వడ్డీలతో ఆదివాసీల నడ్డి విరుస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ దారులు

### అధికారులు అరికట్టకపోతే ఉద్యమాలకు సిద్ధం : జి.ఎస్.పి

**చర్ల, నవంబర్ 27 (ప్రజా జ్యోతి )**



చర్లమండలంలోనిలక్షి కాలనీపంచాయతీపరిధిలోగల డబల్ బెడ్ రూమ్ ఇంటి సముదాయాల వద్ద బుధవారం నాడు సీనియర్ ఆదివాసి నాయకుడు యాలం నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీలో చట్ట విరుద్ధంగా అధిక వడ్డీలతో వ్యాపారం కొనసాగిస్తున్న ఆంధ్ర పెట్టుబడిదారుల బృందాల వ్యాపారస్తులపై ఏజెన్సీ చట్టాల ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ఆదివాసి గ్రామాల అమాయక ఆదివాసులకు కొంతమందికి ముందుగానే పెట్టుబడి పెట్టి తరువాత అధిక వడ్డీతో వసూలు చేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ బృందాల పై పోలీసు మరియు రెవెన్యూ అధికారులు వారిని గుర్తించి ఏజెన్సీ చట్టాల ప్రకారంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలు ఏజెన్సీలో జీరో ఫైనాన్స్ వ్యాపారం నిషేధం అయినప్పటికీ కొందరు ఆంధ్ర పెట్టుబడి దారులు సులభ పద్ధతిలో లక్షలు గడిస్తున్నారు ఈ యొక్క వ్యాపారస్తుల ఆగడాలను అరికట్టకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కారం వీరమ్మ కారం రాంబాబు పండ తిరుపతమ్మ ఇర్పా సావిత్రి పాల్గొన్నారు.

# భద్రాద్రిలో ఘనంగా గోదావరి నదిహారతి





**భద్రాచలం టౌన్, నవంబర్ 27(ప్రజాజ్యోతి )**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో బుధవారం నదిహారతి కార్యక్రమాన్ని ఆలయ ఈఓ ల. రమాదేవి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా మహిళలు కోలాటం ఆడుతూ గోదావరి నదికి చేరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు పవిత్ర గోదావరి నదికి హారతి ఇచ్చి పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇ ఇ రవీందర్,జె ఈ ఓ శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ, ఆలయసూపర్ డెంట్ సాయి బాబు,సిబ్బంది, భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన కార్యక్రమం జరిపారు

# దీక్షా దివాస్ కార్యక్రమాన్ని వనమా నాయకత్వంలో జయప్రదం చేద్దాం - కిలారు నాగేశ్వరరావు

**పాల్వంచ(రూరల్), నవంబర్27, (ప్రజా జ్యోతి ):**



ఈనెల 29 శుక్రవారం జరగబోయేదీక్షదివాస్‌కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ,తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని ఆనాడు కెసిఆర్ తెలంగాణను సాధించడం జరిగింది దీనిని పురస్కరించుకొని ,ఈ నెల 29వ వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో పాల్వంచ నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కిలారు నాగేశ్వరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు దీని సందర్భంగా ఈరోజు సాయంత్రము వనమా గృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కిలారు పాల్గొని ప్రసంగించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనమా రాఘవ పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం,మల్లెల శ్రీరామ్ మూర్తి, సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్,డిష్ నాయుడు, మల్లెల రవిచంద్ర,దాసరి నాగేశ్వరరావు, కనకాల బాలకృష్ణ, పోలే బోయిన వీరాజు,ఏనుగుల శీను, నామా నవీన్, బుక్య వీరన్న,మహిళా నాయకురాలు సింధు తపస్వి,పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, పత్తిపాటి శ్రీను,గోపాలకృష్ణ,సమ్మయ్య గౌడ్,బేతంశెట్టి విజయ్, కొంచర్ల రామకృష్ణ (ఆర్కే) వెంగళరావు, పరిటాల సుబ్బారావు కాశి మల్ల ఉదయ్ భాస్కర్,పసునూరి రవి, సేవ్య,శేఖర్,దినేష్,సతీష్,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్లు పంపిణీ..

**ములకలపల్లి, నవంబర్ 27, ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని పాత గంగారం గ్రామంలో కాంగ్రేస్ సీనియర్ నాయకులు అడపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం 100 మంది కి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మంత్రి తుమ్మల జన్మదినం జరిగిన నేపధ్యంలో ఆయన ఆదేశానుసారం నిడాఢంబరంగా జన్మ దిన వేడుకలు జరపామని, తన జన్మదిన వేడుకకు పెట్టె ఖర్చుతో పేదలకు సాయం చేయాలన్న మంత్రి తుమ్మల ఆదేశానుసారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తనకు ఉన్నంత లో పేదలకు సాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాడే లక్ష్మీ, కాంగ్రేస్ నాయకులు వాడే శేషగిరి, సున్నం నాగేష్, చాప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

